# చట్ట విరుద్ధంగా ప్రైవేటు ఆసుపత్రులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు చేసినచో కఠిన చర్యలు తప్పవు



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ నిబంధనల రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సూర్యాపేట నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశము నిర్వహించటం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రులు తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ రెగ్యులేషన్ యాక్ట్ (TGCEA) నిబంధనల రిజిస్ట్రేషన్ చేయాలని, అర్హతలు వున్నవాటికి సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని మరియు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించినచో వాటిని మూసి వేయాలని అన్నారు.

ఈ నిబంధనలను ఉల్లంఘించే ఆసుపత్రులపై, వాటి ప్రాంగణాలను సీల్ చేయడంతో సహా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నవీకరించబడిన రికార్డులు, వైద్య బృందాలచే క్రమమైన తనిఖీలు మరియు అమలు కోసం పోలీసుల సమన్వయం తో నిర్వహించాలన్నారు. తనిఖీ చేసిన 10 రోజుల్లోగా నిబంధనలను పాటించని ఆసుపత్రులను సీల్ చేయడానికి చర్యలు తీసుకోవాలి అన్నారు. PCPNDT చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, అన్ని రికార్డులను నవీకరించాలని అన్నీ ఆబార్షన్ ఆడిట్ చేయాలని, అబార్షన్ జరుగు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. తదుపరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా,,పెండెం వెంకట రమణ మాట్లాడుతూ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ నుండి 23 ప్రొవిజినల్, 28 పర్మినెంట్ అనుమతులు ఇచ్చామని, 31 ఎస్టాబ్లిష్మెంట్స్ తిరస్కరించమని, అర్హతలేని వైద్యుల స్కానింగ్ సెంటర్ మూసివేశామని తెలిపారు. ఈ కారక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, జిజి హెచ్ సూపరింటెండెంట్ శ్రావణ్ కుమార్, డా. ప్రవీణ్ కుమార్, డా. వెంకటేశ్వర్లు, ఐఎంఏ ప్రెసిడెంట్ డా,,ఆనంద్, డి డబ్ల్యు ఓ నర్సింహా రావు, డీఈఓ అశోక్, డిప్యూటీ డిఎంహెచ్వో డా, చంద్ర శేఖర్, డా, మాధవ్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డా, కోటి రత్నం, డా, ప్రసిద్ధ్, డా, నాజియా, డా, శ్రీశైలం, డిప్యూటీ డి ఇ ఎం సంజీవ్ రెడ్డి, ఉపేందర్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బడిఈడు పిల్లల్ని ప్రభుత్వ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

❖ మోతె మండల కేంద్రంలో ఘనంగా బడిబాట కార్యక్రమం




**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా మోతె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 'మన ఊరుమన బడి, ప్రొ|| జయశంకర్ బడి బాట' కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్, తెలుగు మీడియంలో బోధన, ఉచిత పుస్తకాలు, రెండు జతల యూనిఫాం, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తూ అడ్మిషన్లు ప్రారంభించారు. ప్రభుత్వ బడులే ప్రగతికి మెట్లని, తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడే చేర్పించాలని ఉపాధ్యాయులు, గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ ఆనంద్ కిషోర్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలుఅంగన్వాడీ టీచర్ బొల్లం పార్వతి విద్యార్థిని విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపురం నర్సరీని పరిశీలించిన డి ఏ ఓ శ్యాంసుందర్



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** మోతే మండలం రాఘవపురం గ్రామంలో డి ఏ ఓ శ్యాంసుందర్ నర్సరీని పరిశీలించి నర్సరీ కి సంబంధించిన మూడు రకాల రిజిస్టర్లు మెయింటినెన్స్ చేయాలని ఉదయం సాయంత్రం మొక్కలకు తప్పనిసరిగా నీళ్లు కొట్టాలని ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని ఉపాధి హామీ కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఏపీవో నగేష్, ఎంపీ ఓ కృష్ణవంశీ, గ్రామ సెక్రెటరీ పల్లెల రేణుక, ఫీల్డ్ అసిస్టెంట్ దుశర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట దేవస్థానంలో ఎస్పీఎఫ్ సిబ్బంది స్వచ్ఛ భారత్





**దశ,యాదగిరిగుట్ట :** టీజీ ఎస్పీఎఫ్ (టీజీ ఎస్పీఎఫ్) డీజీ స్వాతి లాక్రా ఆదేశాల మేరకు, యాదగిరిగుట్ట ఆలయ భద్రతా విభాగం సిబ్బంది బుధవారం కొండ పైనుండి వైకుంఠ ద్వారం మెట్ల దారి వరకు 'స్వచ్ఛ భారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 60 మంది ఎస్పీఎఫ్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ కె. శేషగిరి రావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా సురక్షితంగా తరలించారు. ఈ స్వచ్ఛ భారత్ సేవలో ఎస్ఐ రవి, ఏఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి, మాణిక్ ప్రభు, కనకయ్య, రామయ్య, తిరుపతి, సిద్దు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత స్కీమ్

❖ *కుటుంబాల సంక్షేమానాకి భరోసా : కె. నరసింహ ఐపిఎస్, జిల్లా యస్.పి.*



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా పోలీస్ నందు ఏఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ ఇటీవల ఆకాలంగా మృతి చెందినారు. మృతి చెందిన ఏఎస్ఐ సత్యనారాయణ కుటుంబానికి పోలీసు భద్రత స్కీం యొక్క నగదు చెక్కును జిల్లా యస్.పి నరసింహ ఐపిఎస్ జిల్లా పోలీస్ కార్యాలయం నందు అతని కుటుంబ సభ్యులకు అందజేసారు. పోలీసు శాఖలో పని చేస్తూ ఆకాలంగా ప్రాణాలు కోల్పోయిన సిబ్బంది కుటుంబాలను పోలీసు శాఖ అన్ని విధాలుగా అదుకుంటుందని, దివంగత సిబ్బంది కుటుంబాలకు పోలీసు భద్రత స్కీమ్ బాసటగా నిలుస్తుంది అన్నారు. సత్యనారాయణ కుటుంభ సంక్షేమానికి కృషి చేస్తామని యస్.పి తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ అధికారి మంజు భార్గవి, పోలీసు సంఘం అధ్యక్షులు SI రామచందర్ గౌడ్, సిబ్బంది ఉన్నారు.



## సూర్యాపేటలో కార్పొరేట్‌స్థాయి వైద్య సేవలు

❖ *సంగీత జనరల్ హాస్పటల్ ను ప్రారంభించిన ఏఐసీసీ సభ్యుడు సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.*

**దశ, సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేటలో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్యాది అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో సంగీత జనరల్ హాస్పటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. సంగీత హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు సేవలను అందించాలన్నారు. స్థానిక ప్రజలకు మెరుగైన చికిత్స అందుబాటులోకి రావడం శుభ పరిమాణం అన్నారు. అనంతరం అతిధులను బొకే, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, మున్సిపల్ కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్, కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, షేక్ జహీర్, పిల్లల భవాని రమేష్, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, చింతమల్ల రమేష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలిమినేటి అభినయ్, సేవదల్ చీఫ్ ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, వాజిద్, రాచకొండ శ్రీనివాస్, దొంతిరెడ్డి సైదిరెడ్డి , డాక్టర్ సంగీత, కుంభజడ బాలగంగాధర్, చిన్నపాక యాదగిరి, అర్వపల్లి సర్పంచ్ విద్యాసాగర్, భైరబోయిన మహారాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డు అందుకున్న రిటైర్డు హెడ్మాస్టర్ బండి మహేశ్



**దశ, ఓయూ:** లాలాపేట వినోభానగర్కు చెందిన రిటైర్డు హెచ్ఎం బండి మహేశ్ దళిత రత్న అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డా. బాబు జగ్జీవన్రామ్, డా. బిఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల రవీంద్రభారతీలో డా. బాబు జగ్జీవన్రామ్ 119వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా దళిత సామాజిక వర్గంలో నుంచి వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న పలువురిని గుర్తించి 2025 2026 సంవత్సరానికి వారికి దళితరత్న అవార్డులు అందజేశారు. విద్యావేత్తగా దళితుల అభ్యున్నతికి పాటుపడుతున్న బండి మహేశు ఈ సంవత్సరం దళితరత్న అవార్డు వరించింది. ఉత్సవ కమిటీ వారు ఈ అవార్డు క్రింద మహేశకు దళితరత్న అవార్డు ప్రశంసా పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించింది.

## అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అనురాగ్ జయంతి..




**దశ యాదగిరిగుట్ట:** అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు.బుధవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహణ, అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో మొత్తం ఎంతమంది పిల్లలు నమోదు అయ్యారని , ప్రతి రోజు పిల్లలు ఎంత మంది అంగన్వాడీ కేంద్రానికి వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.పిల్లలకు ప్రతిరోజు ప్రభుత్వం నిర్ణయించినమెనూ ప్రకారం రుచికరమైన,నాణ్యమైన ఆహారంఅందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు పిల్లలకు వడ్డించిన భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో తనిఖీ చేశారు. ఆహారం తయారీలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు.చిన్నారుల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.రోజువారీగా పిల్లలకు నిర్వహించే విద్యా, వినోద కార్యక్రమాలు ఏమిటి అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో స్వయంగా మాట్లాడి, ఏబీసీడీలు చెప్పించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించారు. గర్భిణీలు, బాలింతలకు అందించే సేవలు కూడా సక్రమంగా ఉండాలని, వారికి అవసరమైన పోషకాహారం అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.